సంక్షేమం, అభివృద్ధే సీఎం లక్ష్యం

గుమ్మఘట్ట: సంక్షేమం, అభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని కరిసూరయ్యదొడ్డి, మొండూరుదొడ్డి, బంజయ్యనగర్, సిరిగయ్యతోట, ఆవులపాలయ్యతోట, భూతయ్యనగర్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీపీ భవాని, జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, సర్పంచ్ రమేష్, జిల్లా గ్రీవెన్ సెల్ అధ్యక్షుడు గొని కాంతారెడ్డితో కలసి విప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు హారతి పట్టారు. సార్.. మా కుటుంబానికి వివిధ పథకాల ద్వారా రూ.4,65,313 వచ్చాయని పుల్ల బోరమ్మ తెలుపగా, జూగుల సరోజమ్మ రూ.2,96,690, పుల్లయ్యగారి ఓబక్క రూ.3,96,477 వచ్చినట్లు విప్ వద్ద సంతోషం వ్యక్తం చేశారు. విప్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఆదరించాలన్నారు. ఉత్తుత్తి హామీలు ఇచ్చి అధికారంలో వచ్చాక ప్రజలను పట్టించుకోని నయవంచకులను నమ్మరాదని హితవుపలికారు. చంద్రబాబును నమ్మితే నడిసముద్రంలో గొంతులు కోసే రకమని విప్ విరుచుకుపడ్డారు. రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మార్చాలని పుంగనూరులో ఆయన చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయన్నారు.సెల్ఫీ తీసుకుని డబ్బాలు కొట్టుకునే మురికి కాలవ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 39 గ్రామాల ప్రజలకు శ్రీరాం రెడ్డి తాగునీటిని ఎందుకు తీసుకురాలేకపోయారని నిలదీశారు.త్వరలోనే టీడీపీ అంతం కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అనిల్, రాజేష్, వైస్ ఎంపీపీ జయమ్మ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు పాలయ్య, కిందింటి పాలయ్య, కాంట్రాక్టర్ ఆర్టీ కాంతారెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు కప్పల పాలయ్య, చెరువుదొడ్డి రామాంజనేయులు, సంజీవప్ప, రామాంజి, చెరువుదొడ్డి రామన్న, రంగప్ప, లక్ష్మన్న, జయపాల్, ఉమేష్, తిప్పమ్మ, పాలనాయక, సిద్దప్ప, గలగల బాషా పాల్గొన్నారు.

మంచోడెవరో..
మోసగాడెవరో నిర్ధారించుకోండి

కణేకల్లు: 14 ఏళ్ల చంద్రబాబు పాలన.... నాలుగున్నరేళ్ల జగనన్న పాలనకు మధ్యతేడా చూడండి... ఎవరెంత మేలు చేశారో, ఎవరెంతగా మోసం చేశారో గమనించి మంచోడెవరో... మోసగాడెవరో నిర్ధారించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సూచించారు. మండలంలోని పెనకలపాడు గ్రామంలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు రామాంజినేయులు, ఉప సర్పంచు అనిల్‌కుమార్, మాజీ ఎంపీటీసీ రమణరెడ్డితోపాటు గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి విప్ ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో అధికారం కోసం 610 హామీలిచ్చి.. సీఎం అయ్యాక హామీలన్నీ మరిచి మహిళలు, రైతులు, నిరుద్యోగులతోపాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన దుర్మార్గుడు చంద్రబాబన్నారు. నవరత్నాల పథకాలతో అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రజాక్‌వలి, ఎంపీడీఓ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కేశవరెడ్డి, మండల అగ్రిబోర్డు చైర్మన్ ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి, స్థానిక నాయకులు బోయ సుంకన్న, మల్లికార్జున, ఆనంద్‌రెడ్డి, గుండ్లపల్లి ఎర్రిస్వామి, ముత్యాలరెడ్డి, శివారెడ్డి, వెంకటేశ్‌రెడ్డి, బోయ ప్రసాద్, హనుమంతరాయుడు, పెన్నోబులేసు, వేమన రవిప్రకాష్‌రెడ్డి, కెనిగుంట రామిరెడ్డి, రవిచంద్ర, సొల్లాపురం భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.


గుమ్మఘట్ట: కరిసూరయ్యదొడ్డి గ్రామంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి


బెళుగుప్ప: శీర్పి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్య పాలన

బెళుగుప్ప: సచివాలయ వ్యవస్థతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్వరాజ్య పాలన కొనసాగిస్తున్నారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శీర్పి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎంపీటీసీ నారత్నమ్మ, సీనియర్ నాయకులు గోపాల్, బాబు, అశోక్, శంకర్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు దుశ్శాలువాలు పూలమాలలతో ఆయనను సన్మానించారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమన్నారు. గ్రామంలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన రైతులు, మహిళా సంఘాల సభ్యులు సీఎం చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యేతో కలసి క్షీరాభిషేకం చేసారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ, ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, వైద్య సిబ్బందితో కలసి విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ప్రభుత్వం విద్యా వైద్య వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పును తీసుకువచ్చి పూర్తిస్థాయిలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటుచేసిందని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. వెంకటాద్రిపల్లి ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ రామచంద్ర, హెచ్‌ఎం బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నా భూమి నాదేశం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని ప్రజా ప్రతినిదులతో కలసి మొక్కలను నాటి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సహకార సంఘాల అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాసులు, జెడ్పీటీసీ సభ్యురాలు మమత, సచివాలయ కన్వీనర్ రవీంద్రబాబు, నాయకులు త్రిలోక్‌రెడ్డి, మచ్చన్న, తిమ్మారెడ్డి, తాతెప్ప, ఎర్రిస్వామి, మల్లేష్, సోమప్ప, అంగడి మల్లేష్, రాజ్‌కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గుమ్మఘట్ట: మండలంలోని చెరువుదొడ్డి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి, కె.పి.దొడ్డి సర్పంచ్ రమేష్ గురువారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలని వారు కోరారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని పల్లేపల్లిలో శుక్రవారం ఉదయం 6.30 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నేతృత్వంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ విద్యావతి, ఎంపీడీఓ కొండయ్య గురువారం తెలిపారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలన్నారు.

మాజీ కౌన్సిలర్‌కు గాయాలు

కళ్యాణదుర్గం రూరల్: స్థానిక వాసవికన్యకాపరమేశ్వరి గుడి వద్ద గురువారం మాజీ కౌన్సిలర్ విశ్వనాథ్‌పై అదే సామాజిక వర్గానికి చెందిన గోపారం గోవిందరాజులు విచక్షణా రహితంగా దాడి చేసినట్టు సమాచారం. దాడిలో విశ్వనాథ్‌కు కాలు, తలకు బలంగా గాయాలవడంతో కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం అనంతపురానికి తరలించారు. గొడవకు కారణం కన్యకాపరమేశ్వరి గుడికి సంబంధించిన వ్యవహారమై ఉండవచ్చని ఊహాగానాలు. ఈ గుడి ఆలయ కమిటీ చైర్మెన్‌గా జయం విశ్వనాథ్ ప్రస్తుతం కొనసాగుతున్నారు. గోపారం గోవిందరాజులును ఇటీవలే ఆర్యవైశ్య సంఘంలో సభ్యుడిగా లేకుండా కమిటీ తీర్మానం చేసింది. కాగా దాడిపై ఆర్యవైశ్య సంఘం నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పాడి రైతుల సంక్షేమమే లక్ష్యం

కూడేరు: పాడి రైతుల సంక్షమమే లక్ష్యమని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వాహణాధికారి డాక్టర్ సుధాకర్ తెలిపారు. గురువారం మండలంలోని జల్లిపల్లిలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. పాడిపశువులకు ఆయన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి మందులను అందజేశారు. పశువులకు వచ్చే వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పాడి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణపై అవగాహన కల్పించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాలను ఏర్పాటు చేస్తోందన్నారు. పేయి(ఆడ) దూడల జననం కోసం ప్రభుత్వం రూ.1350 విలువ గల రెండు ఇంజెక్షన్లను సబ్సిడీతో కేవలం రూ.500కు ఇస్తోందన్నారు. పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్వేత, గోపాల మిత్ర రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రామ సభలు

శెట్టూరు: మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీ గ్రామ సభలు గురువారం ముగిశాయి. వారం రోజుల నుంచి సామాజిక తనిఖీ బృదం 2022–23లో జరిగన ఉపాధి పనులపై తనిఖీ చేపట్టారు. నిర్వహించిన పనులను పరిశీలించిన సామాజిక తనిఖీ ఎస్ఆర్‌పీ, డీఆర్పీలు ఆయా గ్రామాల్లో కూలీలు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించారు. నిర్వహించిన పనులు, అందిన బిల్లులపై గ్రామసభల్లో వారు వివరించారు. శనివారం ఓపెన్ ఫారం నిర్వహించనున్నట్లు ఏపీఓ రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

అధికారుల పనితీరుపై ఆగ్రహం

గుమ్మఘట్ట: కొంతమంది అధికారుల పనితీరు వల్ల గ్రామాల్లో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భవాని అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ప్రణీత మాట్లాడుతూ 17 ఓవర్ హెడ్ ట్యాంకులు మంజూరయ్యాయన్నారు.10 గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో బోర్లు వేయించామన్నారు. అహుడా పథకం ద్వారా అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తామని హౌసింగ్ ఏఈ జయచంద్ర తెలిపారు.నూతన గృహాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో అధికారులు మీనవేషాలు వేస్తున్నారని సర్పంచులు అనిల్, రమేష్, రాజేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు పనితీరు మార్చుకోవాలన్నారు. ఎంపీడీఓ నరసింహమూర్తి, డీటీ రఘు, వైస్ ఎంపీపీ జయమ్మ, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

కంబదూరు: అక్రమంగా తరరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎర్రంపల్లి గ్రామానికి చెందిన వడ్డే బీమన్న కర్ణాటక మద్యాన్ని తీసుకెళ్తుండగా పోలీసులు స్థానిక చెక్ పోస్టు వద్ద అరెస్టు చేశారు. అతడి నుంచి 152 హైవార్డ్స్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకున్నారు.

క్లుప్తంగా

వివాహానికి ఆహ్వానం


సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శుభలేఖ అందజేస్తున్న గౌని ఉపేంద్రరెడ్డి

రాయదుర్గంటౌన్: కుమారుడు గౌని మహిధర్ రెడ్డి–శైలజ వివాహానికి రావాలంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌని ఉపేంద్రరెడ్డి ఆహ్వానించారు. బుధవారం తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 27న రాయదుర్గంలో వివాహం జరుగుతుందని సీఎంకు వివరించారు. సీఎంను కలిసిన వారిలో ఆయనతోపాటు గౌని సోదరుడు, 11వ వార్డు ఇన్‌చార్జ్ గౌని శ్రీరామిరెడ్డి ఉన్నారు.

ఖాజీకి నియామకపత్రం అందజేత


ప్రభుత్వ ఖాజీ యూనుస్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

ఉరవకొండ: పట్టణానికి చెందిన మత పెద్ద, ఖాజీ ఖతీఫ్ టి.కె అబ్దుల్ హయ్ కుమారుడు టి.మహ్మద్ యూనుస్ మండల ప్రభుత్వ ఖాజీగా నియమితులయ్యారు. గురువారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ ఖాజీగా 10 సంవత్సరాలు కొనసాగుతారన్నారు. అనంతరం ఎమ్మెల్సీని ఆయన సత్కరించారు.

పరామర్శ

కంబదూరు: అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో వైద్య చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వసంతరాయుడును రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పరామర్శించారు. గురువారం మండల కేంద్రంలోని ఆయన ఇంటికి మంత్రి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ


భూమి పూజ చేస్తున్న జోనల్ చైర్మన్ ప్రణయ్, ప్రజాప్రతినిధులు

ఉరవకొండ: మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి స్వగ్రామం రాకెట్లలో రూ.60లక్షల వ్యయంతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి గురువారం భూమి పూజ చేశారు. గడప గడపకూ సంబంధించి రూ.20లక్షలు, ఉపాధి నుంచి రూ.25 లక్షలు, మండల ప్రజాపరిషత్ నుంచి రూ.15 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి సర్పంచ్ శివమ్మ, ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మతో కలసి ఆయన పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులు గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించుకునేందుకు వినియోగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కమ్మ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, పెన్నహోబిలం మాజీ చైర్మన్ అశోక్, దెయ్యాల నాగరాజు, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు ప్రజాగాయకుడు గద్దర్


మౌనం పాటిస్తున్న సర్పంచు, ఎస్సీఎస్టీ జేఏసీ నాయకులు, గ్రామపెద్దలు

వజ్రకరూరు: ప్రజల హృదయాల్లో చిరస్మరనీయుడు ప్రజా గాయకుడు గద్దర్ అని వక్తలు కొనియాడారు. గురువారం సాయంత్రం చాబాల ఆర్డీటీ పాఠశాల ఆవరణలో సర్పంచు మల్లెల జగదీష్ అధ్యక్షతన గద్దర్ సంతాపసభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ ప్రజాగాయకుడు గద్దర్‌కు ఈప్రాంతంతో విడదీయరాని బంధం ఉందన్నారు. 1990లో చాబాల గ్రామానికి చెందిన బందయ్య మాస్టారు ఆధ్వర్యంలో జననాట్యమండలి తరపున ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని 40 రోజులపాటు ఇక్కడే ఉన్నారన్నారు. 40 రోజులపాటు గ్రామస్తులతో కలిసి తిరుగుతూ, పాటలతో అందరినీ ఆకట్టుకున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి, గ్రామపెద్దలు నారాయణప్ప, రామచంద్ర, పుల్లయ్య, నాగన్న, భాస్కర్, ఎంపీటీసీ పెన్నహోబిలం పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలకు 'డబుల్ ఓట్లు'

వజ్రకరూరు: మండలంలోని పీసీ ప్యాపిలి గ్రామంలో తెలుగుదేశం మద్దతుదారులు, కార్యకర్తలకు రెండుచోట్ల ఓటు హక్కు కలిగి ఉన్నారని, వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అధికారులు అర్జీ అందజేసి ఒకచోట మాత్రమే ఓటరుగా కలిగి ఉండేలా చూసుకోవాలని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కమలపాడు వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, మండల కార్యదర్శి నల్లబోతులరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు చంద్రానాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు పట్ట ఖాజాపీరా, యువజన విభాగం ఉపాధ్యక్షుడు ప్యాపిలివీరా, ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు నల్లబోతుల కిరణ్‌తో కలసి వారు విలేరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పీసీ ప్యాపిలికి పలువురు టీడీపీ మద్దతుదారులు గ్రామంతో పాటు ఉరవకొండ పట్టణంలోనూ ఓటరుగా నమోదయ్యారన్నారు. వెంటనే వారంతా ఒకచోట ఓటుహక్కు ఉండేలా చూసుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రెండు చోట్ల ఓటరుగా నమోదయ్యారని టీడీపీ నాయకులు ఆరోపించారని, అయితే వారంతా రెండో చోట ఓటు తొలగించుకునేందుకు దరఖాస్తులు అందజేశారన్నారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే కిందిస్థాయి నాయకులచేత గందరగోళం సృష్టించాలని చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్యాపిలి నాయకులు భీమప్ప, కిష్టప్ప, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఘనంగా 'నా భూమి– నాదేశం'

సాక్షి నెట్‌వర్క్: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజవర్గాల వ్యాప్తంగా గురువారం నా భూమి– నాదేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అధికారులు, నాయకులు పాల్గొని శిలాఫలకం ఆవిష్కరించి, మొక్కలు నాటారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం గావించారు. మహాత్మగాంధీ ,తెలుగు తల్లి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. వక్తలు మాట్లాడుతూ ఎందరో మహానుభావులకు జన్మనిచ్చిన పుణ్యభూమి మన భారతదేశం అన్నారు. విద్యార్థులతోపాటు, ప్రజల్లో దేశభక్తి పెంపొందించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, సారవంతమైన నేలను అందించడానికి మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలన్నారు. అనంతరం మహనీయుల త్యాగాలకు గుర్తుగా పాఠశాల ఆవరణల్లో, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


వెంకటాద్రిపల్లి ఉన్నత పాఠశాలలో అధికారులు ప్రజా ప్రతినిదులతో కలసి మొక్కలు నాటుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ముగిసిన నామినేషన్ల స్వీకరణ

కూడేరు: మండలంలోని కలగల్ల పంచాయతీలోని 9వ వార్డు మెంబర్ ఉప ఎన్నికకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ గురువారం ముగిసింది. మీనుగ లక్ష్మీదేవి, పశువుల మల్లేశ్వరి నామినేషన్ వేసినట్లు రిటర్నింగ్ అధికారి(పీఆర్ ఏఈ) శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని బొల్లనగుడ్డం గ్రామంలో వార్డు మెంబరు –3 స్థానానికి వెంకటేష్ అనే వ్యక్తి గురువారం నామినేషన్ దాఖలు చేసినట్లు ఈఓపీఆర్‌డీ విజయమ్మ తెలిపారు. మొదటిరోజు శ్రీధరఘట్ట, బొల్లనగుడ్డం గ్రామ పంచాయతీలోని వార్డు మెంబర్ స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదన్నారు. బుధవారం శ్రీధరఘట్ట ఒక నామినేషన్, గురువారం బొల్లనగుడ్డంలో ఒక నామినేషన్ దాఖలైందన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని కలుగోడు, మారెంపల్లి గ్రామాల నుంచి ఐదు దరఖాస్తులు వచ్చినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సురేశ్‌బాబు తెలిపారు. కలుగోడు గ్రామం నుంచి 2, మారెంపల్లి గ్రామం నుంచి 3 దరఖాస్తులు అందాయనానరు. మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులను ఆయన స్వీకరించారు.

కంబదూరు :మండలంలోని గొల్లపల్లి పంచాయతీలోని 7వ వార్డు ఎన్నికలకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టిన నామినేషన్ల స్వీకరణ గురువారం ముగిసింది.వైఎస్సార్‌సీపీ మద్దతుతో బరిలో నిలిచిన గొల్ల శ్రీకాంత్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశాడు. దీంతో శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యే అవకాశం ఉంది. శుక్రవారం నామినేషన్ల పరిశీలన పూర్తయిన తర్వాత శ్రీకాంత్‌ను అధికారికంగా ప్రకటిస్తామని ఎన్నికల అధికారి రఘురామరావు తెలిపారు.

గురుకుల పాఠశాల తనిఖీ

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలను డీసీఓ మురళికృష్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం తరగతి గదులు, హాస్టల్ భవనం, మెస్ హాల్ సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి అత్యధిక మార్కులు సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యవతమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

కుందుర్పి: మండలంలోని అప్పిలేపల్లిలో ఆర్డీటీ చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను స్పెయిన్ బృందం సభ్యులు పరిశీలించారు. ఆర్డీ సుబ్బారావు, ఏటీఎల్ నారాయణస్వామి, సీఓ నరసింహులు, కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణం ప్రారంభం

కూడేరు: పి.నారాయణపురంలోని అంబేడ్కర్ కాలనీలో రూ.15 లక్షలతో చేపడుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులను గురువారం ఎంపీపీ నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విడుదలైన నిధులతో సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రోడ్డు ఏర్పాటుకు కృషి చేసిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు సిద్దారెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా

రాయదుర్గం: ఇంటింటా ఓటరు జాబితా పరిశీలనకు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ పూర్తి పారదర్శకంగా నిర్వహించేలా కృషి చేస్తున్నామని రాయదుర్గం ఈడీటీ సుజాత తెలిపారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆమె ఆకస్మికంగా పర్యటించి బీఎల్‌ఓల పనితీరును పరిశీలించారు. ఈడీటీ మాట్లాడుతూ నియోజకవర్గంలో 2,54392 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీటిలో ఇప్పటికే 49,644 వెరిఫికేషన్ పూర్తిచేశామన్నారు. ఇప్పటి వరకు ఫారం–6 కొత్తగా 1435 మంది ఓటర్లుగా నమోదయ్యారన్నారు. ఆగస్టు 21 వరకూ ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. శుక్ర, శని, ఆదివారాల్లో ప్రత్యేక స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఎల్‌ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఒకరికి గాయాలు

విడపనకల్లు: ఆంధ్ర సరిహద్దులో చెక్ పోస్టు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఉరవకొండ పట్టణానికి చెందిన ఇర్ఫాన్ భార్యను చూడటానికి ద్విచక్రవాహనంలో బళ్లారికి బయలుదేరాడు. కర్ణాటక వైపు నుంచి వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొంది. ఘటనలో ఇర్ఫాన్ తీవ్రంగా గాయపడడంతో కోమాలోకి వెళ్లాడు. 108 సిబ్బంది అతడిని అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

రైతు బాంధవుడు సీఎం జగనన్న

బొమ్మనహాళ్: వైఎస్సార్ జలకళ పథకం కింద ఉచితంగా బోర్లు వేసి బీడు భూములను సస్యశ్యామలం చేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు బాంధవుడిగా నిలిచారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సింగానహళ్లిలో వైఎస్సార్ జలకళ పథకాన్ని విప్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతాల్లో రైతులు సిరులు పండించేలా జగనన్న వైఎస్సార్ జలకళ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు కేవలం బోరుబావులల తవ్వకానికే హామీ ఇచ్చినప్పటికీ, చిన్న, సన్నకారు రైతుల ఆర్థిక పరిస్థితి తెలిసి ఉచిత బోరుతో పాటు మోటార్, అవసరమైన వైరు, ఇతర విద్యుత్ పరికరాలను కూడా ఉచితంగా అందిస్తున్నారన్నారు కార్యక్రమంలో ఉపాధి ఏపీడీ జయకుమార్‌బాబు, పార్టీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, సర్పంచ్‌లు యోగేశ్వరరెడ్డి, కృష్ణ, నాయకులు కోటేశ్వరరెడ్డి, వన్నూరుస్వామి, దేవేంద్ర, వెంకట్‌రెడ్డి, రామకృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ సుధాకర్, రమేష్, ఈసీ రాజేష్‌కుమార్, పదీప్, ఉలిగన్న పాల్గొన్నారు.


వైఎస్సార్ జలకళ పథకాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి

ఘర్షణలో 11 మందికి తీవ్రగాయాలు

వజ్రకరూరు: మండల కేంద్రంలోని 1వవార్డులో గురువారం అర్ధరాత్రి జరిగి ఘర్షణలో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు.. వార్డులో సర్కస్ జరిగింది. ఈసందర్భంగా పాత కక్షలు మనసులో పెట్టుకున్న ఇరువర్గాల వారు వాదోపవాదాలు చేసుకున్నారు. ఈక్రమంలో పరస్పరం దాడులు చేసుకున్నారు. ఘటనలో సుధీర్‌బాబు, శరత్, శోభారాణి, సుధారాణి, ఆనందు, నయమాన్, సుమంత్, స్వామిదాసు, ఏసన్న, ప్రసాద్, దిలీప్ తదితరులు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్ఐ రాజశేఖర్ తన సిబ్బందితో అక్కడకు చేరుకుని గాయపడిన వారిని ఉరవకొండ, గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ఆప్రాంతంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ పంపిణీ


విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న వైద్య సిబ్బంది

సాక్షి బృందం: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో విద్యార్థులకు గురువారం అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. అల్బెండజోల్ మాత్రలతో నులిపురుగులను నివారించవచ్చన్నారు. ఆస్పత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, వైద్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి

కణేకల్లు: పొలాలకు కరెంటు సరిగా రావడం లేదని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులు స్పందించకపోవడంతో కోపోద్రిక్తులైన యర్రగుంట రైతులు గురువారం కణేకల్లు విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై అవాంతరం లేకుండా విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని లైన్ ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్, లైన్‌మెన్ నరసింహులు చెప్పడంతో వారు శాంతించారు.